www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం 7, జూన్ 2024 పేజీలు : 4



# అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా..

- జిల్లా మంత్రుల సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా...
- జిల్లాకు యునివర్సిటీ కోసం కృషి చేస్తా
- కొత్తగూడెం విమానాశ్రయం, సింగరేణి, స్పాంజ్ ఐరన్, ఇతర పరిశ్రమలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తా
- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి
- ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి కాంగ్రెస్ కార్యాలయానికి రాగా.. శ్రేణుల ఘన సత్కారం..

4లో..

తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించి, తన అవకాశం మేరకు అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేశాక, తొలి సమావేశాల అనంతరం మొదటిసారి జిల్లాకు విచ్చేసిన ఆయన తొలుత నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సాదర స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి భట్టి , మంత్రులు తుమ్మల, పొంగులేటి సారధ్యంలో పనిచేస్తానని అన్నారు.

• ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం

# సీజనల్స్‌పై అప్రమత్తత అవసరం

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...



**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి గ్రామాల్లో సీజనల్ వ్యాధులు (మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్) ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ,రానున్న వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, వసతి గృహాలు, పాఠశాలలు, తదితర

మిగతా2 లో..

# పండుగలా ప్లాంటేషన్

రాష్ట్ర ఆటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్



**ఖమ్మం తల్లాడ (అక్షరంన్యూస్):** రాష్ట్రంలో వర్షాలు మొదలవడంతో ప్లాంటేషన్ ఒక పండుగలా చేపడుతున్నట్లు రాష్ట్ర ఆటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి వన మహోత్సవంపై అధికారులతో అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు నాటడంలో ప్రతీసారి ఖమ్మం జిల్లానే టాప్ గా నిలుస్తుందన్నారు. జిల్లా లక్ష్యం 31.06 లక్షల మొక్కలు నాటడం త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గతంలో నాటిన మొక్కల సంరక్షణ చేయాలని, చనిపోయిన మొక్కల స్థానే క్రొత్త మొక్కలు నాటాలని అన్నారు. లక్ష్యం సాధన మాత్రమే కాక, పూర్తిలో నాణ్యత పాటించాలన్నారు. గతంలో ఏ ప్రాంతంలో ఏ మొక్క బాగుగా పెరిగింది, ఏ ప్రాంతంలో ఏ ఏ మొక్కలు నాటాలి, ఏ మొక్కలు మనుగడ పొందుతాయో చూడాలన్నారు. మంచి సమయంలోగా మొక్కలు నాటితే మనుగడకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, యువత, పిల్లలు, అన్ని వర్గాల వారిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. మొక్కల ప్రాధాన్యత పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా రోడ్ మ్యాప్ ను అనుసరించి, ప్లాంటింగ్ కాని ప్రాంతాల్లో ప్లాంటింగ్ చేయాలన్నారు. సింగరేణి స్థలాల్లో పచ్చదనం పెరిగేలా ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో

మిగతా2 లో..




# దర్జాగా కబ్జా...!?

- రోడ్డునే దున్నేశారు...!
- 14 ఏళ్ల తర్వాత దౌర్జన్యం..
- రోడ్డు పక్కన వీధి దీపాల కరెంట్ లైన్, మిషన్ భగీరథ పైప్ లైన్
- ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులు
- పెద్దపల్లిలో ఓ పెద్దాయన పోకడలు
- రామగుండం సీపీకి ఫిర్యాదు

**దొమ్మటి రాజేష్, అక్షరం ప్రతినిధి పెద్దపల్లి:** అది ఎంతో కాలంగా ఉన్న రోడ్డు... మున్సిపల్ గూగుల్ మ్యాప్ లో కూడా కనిపిస్తుంది.. వీధిదీపాల కోసం కరెంట్ లైన్ మంచినీటి సౌకర్యం కోసం మిషన్ భగీరథ పైపులను కూడా ఆ రోడ్డు నుండి వేశారు. ఎందుకో గాని ఓ పెద్దాయన కన్ను ఆ రోడ్డుపై పడింది. ఏకంగా రోడ్డును ఆక్రమించుకొని దున్ని పారేశాడు. ఇది రోడ్డు కాదు నాదే భూమి అని దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే దాడులు చేపిస్తున్నాడు. మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయన ఆగడాలు ఆగడం లేదు. పలుకుబడి కలిగిన పెద్దాయన కావడంతో అధికారులు కూడా ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తుంది. ఇది ఎక్కడో కాదు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరుగుతున్న వింత. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి లో గల మహీంద్రా షోరూం పక్కన నుండి కొన్ని కుటుంబాలకు వెళ్లడానికి ఏర్పాటుచేసిన రోడ్డును జెసిబి, ట్రాక్టర్ల సాయంతో చిర్ర జగన్ మోహన్ రెడ్డి

మిగతా2 లో..

# దర్జాగా కబ్జా...!?





(మొదటి పేజీ తరువాయి)

అనే ఓ పెద్దమనిషి ధ్వంసం చేశారు. ఇదేమిటని ప్రశ్నించిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తిని అక్కడే ఉన్న కొంతమంది దాడి చేసి గాయపరిచారు. ఈ విషయమై బాధితుడు దుర్గ ప్రసాద్ రామగుండం సిపి శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు

**2010 నుండి ఉన్న రోడ్డు....**

రంగంపల్లికి చెందిన చిర జగన్మోహన్ రెడ్డి నుండి అదే కాలనీకి చెందిన మేక జానకి లక్ష్మి 139/ బి సర్వే నెంబర్లు 647 గజాల స్థలం కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపట్టారు. రాజీవ్ రహదారి నుండి ఈ ఇంటి వరకు సుమారు 150 మీటర్ల వరకు 18 ఫీట్ల వెడల్పు రోడ్డు ఉంది. ఇక్కడ ఉన్న ఇండ్ల కోసం రోడ్డు పక్కన వీధి దీపాల కరెంటు లైన్ ఏర్పాటు చేశారు. అలాగే మంచినీటి సౌకర్యం కోసం రోడ్డు పక్కనుండి మిషన్ భగీరథ పైపులను కూడా వేశారు. ప్రస్తుతం ఈ రోడ్డును 12 కుటుంబాలు వినియోగించుకుంటున్నాయి.

**రోడ్డుపై కన్నేసిన పెద్దమనిషి..!**

ఇది ఇలా ఉంటే గతంలో ప్లాట్లు ఏర్పాటు చేసే



విక్రయించి, ఇండ్ల నిర్మాణానికి కారణమైన చిర్ర జగన్మోహన్ రెడ్డి అనే పెద్దమనిషి ఈ రోడ్డుపై కన్నేశారు. రోడ్డును ఆక్రమించుకోవడానికి కుట్రపన్ని జూన్ 9వ తేదీన రోడ్డుపై సిమెంట్ ఇటుకలు అడ్డంగా పెట్టి రాకపోకలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ రోడ్డుపై ఎవరికి హక్కు లేదని కబ్జాకు శ్రీకారం చుట్టాడు. ఈ విషయమై జానకి లక్ష్మి కుమారుడు 100కు డయల్ చేయగా, మున్సిపల్ సిబ్బంది వచ్చి ఇటుకలను తొలగించడం జరిగింది. ధన బలం, అధికార బలం ఉన్న ఆ పెద్దమనిషి రోడ్డును ఆక్రమించుకోవడానికి పకడ్బందీ ప్రణాళిక రచించి అమలు చేయడం మొదలు పెట్టాడు. ఈనెల 4న పరిసర ప్రాంతంలో కొంతమందిని ఏర్పాటు చేసుకొని రెండు జెసిబిలు 3 బ్లేడ్ ట్రాక్టర్లు తెప్పించి రోడ్డును ధ్వంసం చేశారు.

రోడ్డును ధ్వంసం చేయడాన్ని చూసిన దుర్గ ప్రసాద్ ఇదేమిటని ప్రశ్నిస్తే, తన మనుషులతో కొట్టించి గాయపరిచారు. ఈ విషయమై బాధితుడు దుర్గాప్రసాద్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

అయితే ఇప్పటివరకు అధికారులు ఈ అంశంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తుంది. ఈ విషయమై బాధితుడు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు.

కాగా, ఈ విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతమ్మకు ఫోన్ ద్వారా వివరణ కోరగా మున్సిపల్ రికార్డు ప్రకారం అక్కడ రోడ్డు ఉందని రోడ్డు ధ్వంసం చేయడం సరికాదన్నారు. ఈ విషయమై శాఖ పరంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పండుగలా ప్లాంటేషన్

(మొదటి పేజీ తరువాయి)



మునగ, నిమ్మ, కరివేపాకు మొక్కలు ఖచ్చితంగా వుండేలా చూడాలన్నారు. డిమాండ్ మేరకు మొక్కలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రాధాన్యత కార్యక్రమంగా విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాకు 31.06 లక్షల మొక్కలు నాటే లక్ష్యం ఉన్నట్లు, ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా పూర్తి చేయుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అటవీ శాఖ ద్వారా 7.60 లక్షలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చే 10 లక్షలు, నీటిపారుదల శాఖచే 1.06 లక్షలు, వ్యవసాయ శాఖ చే 2.70 లక్షలు, ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖ ద్వారా 1.80 లక్షలు, ఎక్సైజ్ శాఖచే 60 వేలు, మునిసిపాలిటీల ద్వారా 4.78 లక్షలు, విద్యా శాఖ చే 30 వేలు, పరిశ్రమల శాఖచే 30 వేలు, గనుల శాఖచే 60 వేలు, విద్యుత్, సింగరేణి ల ద్వారా 1.32 లక్షల మొక్కలు నాటుటకు ప్రణాళిక చేసినట్లు ఆయన అన్నారు. స్థలాల ఎంపిక జాగ్రత్తగా చేయాలని, నాటడమే కాక వాటి నిర్వహణ, సంరక్షణ కు అనువుగా ఉండేట్లు చూడాలన్నారు. వచ్చే 3 సంవత్సరాలకు నిర్వహణ చర్యలపై ఇప్పుడే కార్యాచరణ చేయాలన్నారు. ప్రతి స్థలానికి ఒక బాధ్యతగల వ్యక్తిని కేటాయించి, అతని నుండి మొక్కల పరిస్థితిపై పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో అధికారులు మొక్కలు నీరు అందించడం, సంరక్షణపై పర్యవేక్షణ చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పై దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్ తీగల క్రింద మొక్కలు నాటడం లాంటిది చేయకూడదన్నారు. రవాణాకు ఖర్చు ఎక్కువ కాకుండా మొక్కలు నాటుటకు గుర్తించిన స్థలానికి దగ్గర్లోని నర్సరీలను మొక్కల పంపిణీకి ట్యాగ్ చేయాలన్నారు. మీడియన్స్, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు, లే అవుట్లు, కెనాల్స్, రైతు వేదికలు తదితర ప్రదేశాలపై దృష్టి పెట్టాలన్నారు. వచ్చే బుధవారం కల్లా లక్ష్యం పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 2015 నుండి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి, గత సంవత్సరం వరకు 14.87 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో క్రొత్త మొక్కలు నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కి ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. సైట్, లోకేషన్, నర్సరీల వారిగా కార్యక్రమం పూర్తికి టై అప్ చేసినట్లు తెలిపారు. విఐపి ప్లాంటేషన్ కి ప్లాన్ చేస్తే, అటవీ శాఖ అధికారులను పంపి, మొక్కలు నాటుటకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, డిపిఓ హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్స్‌పై అప్రమత్తత అవసరం

(మొదటి పేజీ తరువాయి)

పబ్లిక్ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా వసతులు కల్పించాలని, ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉండే విధంగా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. అందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి, డిపిఓ హరిప్రసాద్, ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ శ్రీనివాసరావు, డాక్టర్ అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా..

(మొదటి పేజీ తరువాయి)

భారీ మెజారిటీ అందించిన ప్రజలకు పాదాభివందనం.. తనకు అఖండ మెజారిటీ అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు శిరస్సు వంచి వారికి పాదాభివందనం చేస్తున్నానని చెబుతూ.. కృతజ్ఞతలు తెలిపారు. అత్యధికంగా ఖమ్మం నియోజకవర్గం లో 86వేల మెజారిటీ వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో కూడా 60 వేల మెజారిటీ అందించి ప్రజలు తనకు గురుతర బాధ్యతను అప్పగించారని ఆనందం వ్యక్తం చేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అభయమిచ్చారు.

**పాలేరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదాం:** రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గతంలో పాలేరులో పలు అభివృద్ధి పనులు చేశారని.. ఆమె సహకారంతో పర్యాటక కేంద్రంగా మలిచేందుకు కృషి చేస్తానని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఈ విషయంపై తాజాగా చర్చించామని, ఇతర పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు.

**జిల్లాకు యూనివర్సిటీ.. కొత్తగూడెంలో విమానాశ్రయంపై:** ఖమ్మం జిల్లాకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ అన్నారు. అలాగే కొత్తగూడెంలో విమానాశ్రయం ప్రాజెక్టు అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉందని.. ఈ అంశంపై ఇటీవల మంత్రి పొంగులేటి కదలిక తెచ్చారని, అది పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. స్పాంజ్ ఐరన్, మిగతా మూతపడిన పరిశ్రమలు తెరిపించేందుకు చర్చిస్తానన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు, కీలక అంశాలపై సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని ఎంపీ అన్నారు.

**రాహుల్ గాంధీ నేతృత్వంలో ముందుకు:** తాము కేంద్ర ప్రభుత్వానికి శత్రువులం కాదని, దేశాభివృద్ధికి కచ్చితంగా సహకరిస్తామని తమ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రకటించారని ఎంపీ రఘురాంరెడ్డి గుర్తు చేశారు. విపక్షంగా తమను దూరం పెట్టొద్దని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సమాన అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజల పక్షాన ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐ ఎన్ టి యు సి నేత కొత్తా సీతారాములు, నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, బాలగంగాధర్ తిలక్, వడ్డెబోయిన నరసింహారావు, హుస్సేన్, మలీదు వెంకటేశ్వర్లు, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థకు మనుగడ



**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/జూలై 6/అక్షరం న్యూస్ :** బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థ మనుగడ ఉంటుందని, కోల్ బెల్ట్ ప్రాంతాల యువతకు ఉపాది అవకాశాలు లభిస్తాయని సిపిఐ జిల్లా కార్య దర్శి ఎస్ కె. సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. తెలంగాణలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకుతోపాటు ఇతర బొగ్గుబ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారం రోజులపాటి చేపట్టనున్న రిలే నిరాహారదీక్షల తొలిరోజు శిభిరాన్ని శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కుబేరులకు కట్టబెట్టి మరింత కుబేరులను చేసే చర్యలకు పాల్పడు తోందని, ఇది పరోక్షంగా ఆర్థిక నేరానికి పాల్పడటమేనన్నారు. ప్రజలకు చెం దాల్సిన బొగ్గు నిక్షేపాలు బడాబాబులకు కట్టబేడతామంటే చూస్తూ ఊరుకో బోమని, ప్రజా ఉద్యమాలతో మోడీకి కంటిమీద కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. బొగ్గు వెలికితీతలో సుధీర్గ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను కాదని లాభాలకోసం పనిచేసే ప్రభుత్వేతర ప్రైవేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను అప్పగించడం పరోక్షంగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే చర్యల్లో భాగమేనని, తెలంగాణ ప్రజలు, తెలంగాణ పరిశ్రమలంటే కేంద్రానికి నిర్లక్ష్య మెందుకో సమాదానం చెప్పాలన్నారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకునే భాద్యత తెలంగాణ సమాజంపై ఉందని, అందుకోసం విపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు చేపట్టబోయే ఆందోలన, పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. బొగ్గుగనుల వేలం పాటను నిరసిస్తూ చేపట్టిన వారం రోజుల నిరసన దీక్షలు విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, జి.వీరస్వామి, వి.మల్లికార్జున్ రావు, ఎస్.వి.రమణమూర్తి, జె.గట్టయ్య, రాము, కిష్టాపర్, సందెబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వర్రావు, చంద్రయ్య, బండారు మల్లయ్య, నాగయ్య, భూక్య దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, గోపి కృష్ణ, టి. లక్ష్మీనారాయణ, నూనావత్ గోవిందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసిత గ్రామాలు ఉన్న ఐదవ డివిజన్లోని సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం




**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్ టి పి సి ఆర్ ఎఫ్ సి ఎల్ సింగరేణి భూ నిర్వాసిత , ప్రభావిత ప్రాంతమైన 5 వ డివిజన్ కి అధిక నిధులు కేటాయించి సమస్యలు పరిష్కారం చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రహీం వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించి అతిత్వరలో నే అన్ని సమస్యలు పరిష్కారం చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రహీం తెలిపారు. ఐదవ డివిజన్లో ఉన్న శాలపల్లి రామయ్యపల్లి శ్రీనగర్ కాలనీ ప్రశాంత్ నగర్ మల్కాపూర్ గ్రామాల్లో సరైన రోడ్లు లేవని డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరచాలని రోడ్ల వెడల్పు పూర్తి చేయాలని కోరారు. ఇందుకోసం డి ఎం ఎఫ్ టి నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## బీఎస్పీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య హేయమైన చర్య

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..**



**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/ జూలై 6/అక్షరం న్యూస్ :** తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆర్మ్ స్ట్రాంగ్ మరణం బహుజన సమాజానికి ఒక తీరని లోటని,ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే స్పందించి దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు బహుజన యోధుడుగా గుర్తింపు పొంది పేద ప్రజల సమస్యల పరిష్కారానికి. ఆర్మ్ స్ట్రాంగ్ కృషి చేశారని ఆయన ఎదుగుదలను ఓర్వలేక దుండగులు హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మానవతావాదులు ఈ క్రూరమైన ఘటనను తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని బహుజన వాదాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

## తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించిన పెద్ది పార్థు




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జులై 6, అక్షరం న్యూస్:** చొప్పదండి మండల కేంద్రంలోని ఎస్.ఆర్.ఆర్. కన్వెన్షన్ లో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు శనివారం రోజు నిర్వచించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వృత్తి విద్యా కోర్సు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పెద్ది పార్థు జూనియర్ విభాగంలో అండర్ 68 కిలో కేటగిరీలో గోల్డ్ మెడల్ పూమ్సే లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి జి.సంతోష్,కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.మనోహర్ , వైస్ ప్రెసిడెంట్ పెండ్లి రాజేందర్ , జనరల్ సెక్రెటరీ ఎస్.సంతోష్, పెద్దపెల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ నేవూరి సతీష్ కుమార్ పాల్గొని పార్థును అభినందించినట్లు గా సూర్య తైక్వాండో అకాడమి కోచ్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మెహరాజ్ , ఉపన్యాసకులు, సిబ్బంది తో పాటు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**- రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్**




**ఖమ్మం/ తల్లాడ జూలై 6 (అక్షరంన్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో 75వ వన మహోత్సవం పురస్కరించుకుని అటవీ ముఖ్య అధికారిణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చని ఖమ్మం జిల్లా, పచ్చని తెలంగాణ కు మనం ప్రతినబూనాలన్నారు. వాన మహోత్సవంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజాపాలనలో పట్టణ బాట పట్టిన రామగుండం ఎమ్మెల్యే





**- మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**
**- హెచ్. కె. ఆర్ రోడ్ వేస్, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్య తీరుపై కలెక్టర్ కి ఫిర్యాదు**
**- 23వ డివిజన్ లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే , ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం మున్సిపల్ అధికారుల తీరుపై మండిపాటు**

**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ శనివారం 23వ డివిజన్ లో ప్రజా పరిపాలనలో భాగంగా పర్యటించారు. డివిజన్ బాట పట్టిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గత సంవత్సర వర్షాకాలంలో 23వ డివిజన్లో కాలనీల ప్రజల ఇండ్లు ముంపునకు గురై తీరని నష్టం వాటిల్లిన సందర్భంలో మళ్లీ ఈ వర్షాకాలంలో అలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుగా కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. ఎన్టిపిసి వారి సౌజన్యంతో మున్సిపాలిటీ వారు డివిజన్లో పేర్కొని పోయిన చెత్తాచెదారాన్ని వెంటనే ఎత్తివేయాలని ప్రధాన మురికి కాలువల లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని అన్నారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది చేతివాటం వల్ల బ్లీచింగ్ పౌడర్ లో పౌడర్ సున్నం కలిపి వట్టిదే సుద్దను వీధులలో చల్లడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని తద్వారా డివిజన్ ప్రజలు అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారని సంబందిత సిబ్బందిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యానికి గురవుతున్న డివిజన్ల సానిటేషన్ తీరుపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి కి ఫిర్యాదు చేశారు. డివిజన్లోని కాలనీ ఇల్ల పైనుండి ఉన్న విద్యుత్ లైన్లను త్వరలోనే డైవర్షన్ చేయాలని సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులకు తెలియపరచడం జరిగినది అలాగే బస్తిలో నివసిస్తున్న పేద ప్రజల ఇళ్లకు పట్టాలు అందజేయాలని స్థానిక తహసిల్దార్ రామగుండం గారికి తెలియజేయడం జరిగినది అలాగే హెచ్. కె. ఆర్. రోడ్డు వేస్ వారికి బసంత్ నగర్ నుండి గోదావరిఖని గంగానగర్ ఫ్లైఓవర్ వరకు రోడ్డును నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని ఏరివేయాలని అదేవిధంగా రోడ్డుపై లైటింగ్ ఏర్పాటు చేయాలని సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణికులు రోజుకు వేల వాహనాలతో ప్రయాణిస్తారు కాబట్టి రోడ్డుపై వర్షానికి పడుతున్న చెట్లను వెంటనే తొలగించాలని రోడ్లపై వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న సమయంలో వెంటనే స్పందించి హాస్పటల్ చేరవేసే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగినది. అలాగే 24వ డివిజన్లో చిలకల రామేశ్వరాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా వేదిక నిర్వహించిన సందర్భంలో ప్రజా వేదిక వద్ద సదరు డివిజన్ల నుండి ప్రజల దగ్గర నుండి వచ్చిన అర్జీలకు తగు పరిష్కారం చూపించడం జరిగినది. అదేవిధంగా వర్షాకాలం మొదలైనది కాబట్టి మున్సిపల్, విద్యుత్, ఎన్టిపిసి, రెవెన్యూ, హెచ్. కె. ఆర్. అధికారులతో మరియు పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు లోతట్టు ప్రాంతాల్లో ముంపు బాధితులకు ఎలాంటి సంఘటనలు ఎదురు కావద్దని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని గత 20 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాన్ని తప్పకుండా అభివృద్ధి బాట పట్టించి పూర్తిస్థాయిలో ప్రజలకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ గారి వెంట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో పాటు నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మరియు రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తహసిల్దార్ కుమారస్వామి తో పాటు ఎన్టిపిసి హెచ్ఆర్, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, పోలీసు శాఖ గారితో పాటు సంబంధిత అధికారులు మరియు స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన సందర్బంగా విద్యార్థులకు పాఠ్య సామాగ్రి అందజేత

**మద్నూర్ /జులై 06 (అక్షరం న్యూస్ – కామారెడ్డి ):** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు జన్మదిన రోజున విద్యార్థులకు పాఠ్య పుస్తక సామాగ్రి విద్యార్థులకు అందజేశారు. శనివారం రోజున మెనూర్ గ్రామ యువ నాయకులు రైస్ ఖాన్, మేరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చుకుంటున్న విద్యార్థులకు బేసిక్ జ్ఞాన చిత్ర పాఠాలు, నోట్స్, పెన్నులు విద్యార్థులకు అందించి సామజిక కార్యక్రమం లో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే కాంతారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైస్ ఖాన్, మేరాజ్, తురాబ్ ఖాన్, నజారోద్దీన్, అశ్వాక్, జావీద్, శంకర్, సిరాజ్, జ్ఞానేశ్వర్, బాల కృష్ణ, వెంకీ, రింకు, రఫిక్, చందర్, సునీల్, సిదప్పా, మారొతి తదితరులు పాల్గొన్నారు.



# బాలల సంరక్షణ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు




జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్ 35 వ జన్మదిన వేడుకలు సమతా సైనిక దళ్ సభ్యుల ఆధ్వర్యంలో గోదావరిఖని బాలల సంరక్షణ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ హాజరై ఆనంద్ చేత పిల్లల మధ్య కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనంద్–సునీత దంపతులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, భార్యా పిల్లలతో సుఖ సంతోషాలతో పది కాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఎల్లప్పుడూ ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆశ్రమంలోని పిల్లలకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు .మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నారు. అనంతరం ఆనంద్ మాట్లాడుతూ పిల్లల సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు తమతమ వేడుకలు ఇలాంటి ఆశ్రమ పిల్లల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీమల సునీత, చీదురు వసంతరావు, మాదర వేణి మధు, దొడ్డే శ్రీనివాస వర్మ, జిమ్మిడి అశోక్, చింతల శ్రీనివాస్ పుట్ట సుధాకర్, సూరవేణి అజయ్, సిరిసిల్ల స్వామి, రాకం శ్రీనివాస్, బాలల సంరక్షణ సంస్థ నిర్వాహకులు రాజయ్య ఆశ్రమ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# జగ్జీవన్‌రామ్‌కు ఎంపీ రఘురాం రెడ్డి నివాళి..





**- గుర్రాలపాడు వాసులకు ఆసుపత్రిలో పరామర్శ**

**ఖమ్మం/తల్లాడ జూలై 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి నివాళులర్పించారు. దేశానికి ఆయన ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆదర్శాలతో ముందుకు సాగుదామని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లిమెరుగైన వైద్యం అందించండి. వ్యక్తిగత కారణాలతో ఇతరులు గొడ్డలితో దాడి చేయగా తీవ్రంగా గాయపడి నగరంలోని ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు కు చెందిన దాసరి వెంకటేశ్వర్లు, ఆయన కుమారుడు దాసరి సైదులను ఎంపీ రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఎంపీ వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, కర్లపుడి భద్రకాళి, మద్ది కిషోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బీ. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు..





**- 150 మంది పేద విద్యార్థులకు 2 లక్షల విలువైన బ్యాగులు, పుస్తకాలు వితరణ..**

**- మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ**

**ఖమ్మం /తల్లాడ జూలై 6 (అక్షరంన్యూస్):** చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. రఘునాధపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిలకు చెందిన 150 మంది విద్యార్థులకు శనివారం రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి బొడ్డు సత్యనారాయణ వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ... జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఉచితంగా 2 లక్షల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలు, బ్యాగులు, టైలు, బెల్టులు అందజేసిన బొడ్డు సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, డివిజన్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జంతు సంక్రమిత వ్యాధుల అవగాహన సదస్సు.




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జులై 06, అక్షరం న్యూస్:** వరల్డ్ జోనోసిస్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జంతు సంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంతో పాటు స్థానిక పశు వైద్యశాల సహాయకులు మహమ్మద్ నవాబ్ జానీకి జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా కో–ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడుతూ లూయిస్ పాశ్చర్ అనే సైంటిస్ట్ రాబిస్ వ్యాధి టీకాను కనుగొన్న జులై 6 1885 సంవత్సరానికి గుర్తుగా ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా 'వరల్డ్ జునోసిస్ డే' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారని అలాగే ఇళ్లల్లో పెంచుకునే సాధు జంతువుల ద్వారా సంక్రమించే అనేక రకాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పెంపుడు జంతువుల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా ఉండడానికి క్రమం తప్పకుండా వాటికి వ్యాక్సినేషన్ ను ఇప్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణప్రియ, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్రతో గాయపరిచిన వ్యక్తిని రిమాండ్‌కు తరలింపు

**- ఎస్సై రామ్మోహన్**




**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట /జులై6(అక్షరం న్యూస్) :** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు రాజయ్య అను వ్యక్తి వారి కుల సంఘం చిట్టి పైసల విషయంలో,వారి కులస్తులు వనభోజనాలకు వెళ్లినప్పుడు అదే గ్రామానికి చెందిన ఇరిగి రాజయ్య ను తేదీ 23.6.2024 రోజున సాయంత్రం కట్టెతో కొట్టగా అతనికి కాలుకు గాయమైనది. ఈ విషయంలో ఇరికి రాజయ్య కూతురు సుమలత ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ అనంతరం శనివారం మల్లారపు రాజయ్యను రిమాండ్ తరలించామని ఎస్సై బి.రామ్మోహన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## మొక్కల సంరక్షణ మన అందరి బాధ్యత..!

**- మొక్కలనుపంపిణీ చేసిన ఎంపీఓ: ప్రకాష్.ఏపివో వినోద్ గౌడ్.**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 6/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డిమండలంలోని మత్తా మా ల, రుద్రారం గ్రామంలో వన మహొూత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం ఎల్లారెడ్డి ఎంపీ ఓ ప్రకాష్, ఉపాధి హామీ ఎపిఓ వినో ద్ గౌడ్ లు పాల్గొన్నారు,ఎంపీ ఓప్రకాష్ అమ్మ ఆదర్శ పాఠశాల ను పరిశీలించి ఉ పాధ్యాయులతో మాట్లాడారు పాఠశాలకు సమయపాలన పాటించాలని మరియు మొక్కల నాటడం అనే విషయంపై పలు సూచనలను చేశారు,అనంతరం వన మ హొూత్సవం సందర్భంగా మత్త మాల గ్రామ పంచాయతీ, రుద్రారం గ్రామపంచాయతీ లో తిరుగుతూ ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచా యతీల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎం పి ఓ ప్రకాష్, ఉపాధి హామీ ఏపీవో వినోద్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యతకూడా చేపట్టాలని తెలిపారు మొక్కలను ఇంటి ఆరు బయట ఆయా పొలాల గట్లపై నాటి వాయు కాలు. ష్యాన్ని తగ్గించి వాతావరణ సమతుల్యా న్ని కాపాడాలని కోరారు మొక్కలను నా టడం వాటిని కాపాడడం అందరిదీ బాధ్య త ప్రకృతి పచ్చదనాన్ని కాపాడాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్దు, అశోక్ తదితరులు పా ల్గొన్నారు.